## దాడి కేసులో మూడు సంవత్సరాల జైలుశిక్ష

**కొడంగల్, సెప్టెంబర్12(ప్రభాతవార్త :** ఓ వ్యక్తిపై రాడుతో దాడి చేసిన కేసులో ఒకరికి మూడు సంవత్సరాల జైలుశిక్ష, రూ.500 జరిమానాతో పాటు మరో ఏడుగురికి రూ.500 జరిమానా విధిస్తు కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రధమశ్రేణీ న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పు వెలువరించారు. కేసుకు సంభందించి ఎస్సై జీవీ.సత్యనారాయణ వివరాల ప్రకారం..మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామానికి చెందిన బెరకోటి మల్లప్పను బండి సాయప్ప, అబ్దులప్ప, తిరుమలప్ప, బొట్టు తిరుమలప్ప, బొట్టు సాయప్ప, ఊరు అబ్దుల్ అప్ప, బొట్టు మల్లమ్మ, ఊరు హనుమమ్మ తదితరులు కలిసి బెరుకొటి మల్లప్ప వాళ్ళ కూతురును లవ్ చేస్తున్నవని అమెకు వచ్చిన సంభంధాలు చెడగొడుతున్నాడు అనే ఉద్దేశ్యంతో 15.04.2019 నాడు వాటర్ నల్లా రాడుతో కొట్టగా రక్తగాయమైంది. అందుకుగాను క్షతగాత్రుడి అన్న బెరకోటి సాయప్ప ఫిర్యాదు మేరకు అప్పట్లో విధులు నిర్వహించిన ఎస్సై శేఖర్‌గౌడ్ కేసు నమోదు చేయడం జరిగింద న్నారు. కేసులో ఏపీపీ అభినయ్ సహకారంతో వాదప్రతివాదన అనంతరం శుక్రవారం నిందితుడు బండి సాయప్పకు మూడు సంవత్సరాల సాధారణ జైలుశిక్ష, రూ.500 జరిమానా విధించడం జరిగిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. అలాగే మిగితా ఏడుగురు నిందితులకు రూ.500 జరిమానా విధిస్తు న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పు వెలువరించినట్లు నిందితులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబుల్ రమేష్, ఎస్సై సత్యనారాయణ కీలకపాత్ర పోషించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త


## బాల్య వివాహాలను ప్రోత్సహించడం నేరం

**కుల్కచర్ల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు ప్రోత్సహించడం చట్టపరంగా నేరమని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గత ఐదు నెలల క్రితం మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితులుగా ఉన్న సత్తయ్య మరియు రాజమలు రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, తన కుమారునికి ప్రోత్సాహం ఇవ్వడం వల్లే మైనర్ బాలికతో పరిపోవడానికి వీలైందని అందుకు సహకరించిన తల్లిదండ్రులు జుడిషియల్ రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మైనర్ లపై. చిన్న పిల్లల ఎల్లోట్మెంట్ వివాహం లేదా దానికి సహకరించిన వారు ఫోక్స్ చట్టం మరియు చైల్డ్ మ్యారేజ్ ప్రివెంటేషన్ ఆక్ట్ కింద శిక్షహరులు అని అన్నారు. ఇలాంటి చర్యలు పిల్లల బాల్యాన్ని నాశనం చేసి వారి జీవితాలు చిన్నాభిన్నం చేస్తాయని తల్లిదండ్రులు పిల్లలు ప్రోత్సహించడం లేదా ప్రేరేపించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎవరైనా ఇలాంటి ఘటనలు గమనించిన లేదా బాధపడుతున్న వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. చిన్న వయసులో పెళ్లి కావడం వల్ల భవిష్యత్తు అంధకారం అవు తుందని చదువు ఆరోగ్యం భవిష్యత్తు పట్ల సద్ద వహించాలని అ ఎమానాస్పద పరిచయాలు సంబంధా లపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## భారీ వర్షాలతో నిండిన శామీర్‌పేట పెద్ద చెరువు

**-అలుగులు పారటంతో గంగ పూజలు**

**-సంబరాలు జరుపుకున్న నాయకులు,రైతాంగం**

**-పెద్ద చెరువు నిండటంతో విహారయాత్రీకుల రాక షురూ..**


శామీర్‌పేట పెద్ద చెరువు నిండి ఆహ్లాదకర వాతావరణం నెలకొన్న దృశ్యం


శామీర్‌పేట పెద్ద చెరువు నిండి అలుగులు పారుతుండటంతో పూజలు చేసిన కట్టమైసమ్మ చెరువుకట్ట అభివృద్ధి చైర్మన్ ఎం.మహేందర్‌రావు,పాల్గొన్న సభ్యులు,నాయకులు, రైతుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

భారీ వర్షాలతో శామీర్‌పేట పెద్ద చెరువు ఎట్టకేలకు నిండి అలుగులు పారుతుండటంతో శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ కమిటీ వారి ఆధ్వర్యంలో అలుగుల వద్ద గంగపూజ చేశారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో కట్టమైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, పాలకవర్గం సభ్యులు,పలువురు నాయకులు, రైతులు, యువకులు పాల్గొని పూజలు చేశారు. ఆ తరువాత చెరువు అలుగుల వద్ద గంగ పూజ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువు నిండుకుండలా మారిన సంగతి తెలిసిందే. అయితే గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో శుక్రవారం ఉదయం ఈ పెద్ద చెరువు నిండి అలుగులు పారటంతో రైతాంగంతో పాటు పలువురు నాయకులు, యువకులు, గ్రామస్థులు ఘటంను శామీర్‌పేట గ్రామస్థులు ఊరేగింపుగా పెద్ద చెరువు వద్దకు వెళ్లి గంగపూజ చేశారు. ఆ తరువాత కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని చెరువు అలుగుల వద్ద రైతులు, నాయకులు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోనే అతిపెద్ద చెరువు కావటం, ఈ పెద్ద చెరువు 33అడుగుల పరిమాణంతో నీటి మట్టం ఉండి జలకళ ఏర్పడి అందరిని ఆకట్టుకుంటుంది. ఈ పెద్ద చెరువు శామీర్‌పేట రాజీవ్‌రహదారి పక్కనే ఉండటం, హైదరాబాద్-కరీంనగర్ ప్రధాన రహదారిగ రాజీవ్‌రహదారి ఉండటంతో ఈ పెద్ద చెరువు నిండటం, విహారయాత్రీకులతో పాటు వాహనాల్లో రాకపోకలు నిర్వహిస్తున్న వారు కూడ చెరువుకట్ట వద్ద ఆగి చూసి వెళ్లటం జరుగుతుంది. ఈ పెద్ద చెరువు నీటితో నిండుకుండలా మారి అందరిని ఆకట్టుకుని ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తుంది.

శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద జరిగిన ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, పాలకవర్గం సభ్యులు, శామీర్‌పేట గ్రామ మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, గ్రామ నాయకులు దాసరి బాబు, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ వంగ భూమిరెడ్డి, వంగ నర్సింహ్మారెడ్డి, డి.పవన్‌గౌడ్, పలువురు నాయకులు, రైతులు, యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త ః** మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీహబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు ర్యాంప్ ఉమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా అదనపు కలెక్టర్ సుధీర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాం కుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేం దుకుగాు, కుటుంబాల భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించా రు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికే లా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడు తున్న ఈ శిక్షణ ద్వారా మహిళలువ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అబి. వృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ, టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారు లకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బ్రాహ్మణ బంధు : ఎమ్మెల్యే హరీశ్‌రావు

**-దేశంలోనే ఏ సిఎం చేయని విధంగా కెసిఆర్ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి**


తూంకుంట సమీపంలోని శ్రీరామభద్రుని ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు, పాల్గొన్న సభా అధ్యక్షులు రాధాకృష్ణశర్మ, ఆలయ పూజారి సంతోష్‌శర్మ, వేదపండితుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

మాజీ సిఎం కెసిఆర్ బ్రాహ్మణ బంధు అని, దేశంలోనే ఏ సిఎం చేయని విధంగా బ్రాహ్మణుల సంక్షేమానికి గత పదేళ్లలో కృషి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్థక సభకు ప్రభుత్వ గుర్తింపు తీసుకరావటానికి తన వంతుగా కృషి చేస్తానని అపుడే పేద బ్రాహ్మణ వేద విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట సమీపంలోని శ్రీరామభద్ర ఆలయాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు సందర్శించి శ్రీరామభద్రున్ని దర్శించుకున్నారు. తూంకుంట సమీపంలోని శ్రీరామభద్ర ఆలయం వద్ద జరిగిన తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్థక సభా-9వ చతుర్వేద సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు పాల్గొన్నారు. తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్థక సభా ఆధ్వర్యంలో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన వేద విద్యార్థులకు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. మూడు రోజుల పాటు వివిధ ప్రాంతాల వేద విద్యార్థులకు ఈ సభా ఆధ్వర్యంలో వివిధ రకాల వేద పరీక్షలు నిర్వహించి శుక్రవారం సాయంత్రం ముగింపు కార్యక్రమంలో వారికి పట్టాసర్టిఫికెట్లను ఆ సభా ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పూజలు గతంలో కెసిఆర్ చేయటం జరిగిందన్నారు. పేద బ్రాహ్మణులకు విద్య, విదేశీ విద్య అందించటానికి గత ప్రభుత్వంలో మాజీ సిఎం కెసిఆర్ ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో విదేశీ విద్యకు నిధులు విడుదల కాక తెలంగాణ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో వేదానికి, శాస్త్రానికి ఆ వృత్తిలో రాణించటానికి తల్లిదండ్రుల పిల్లలను వేదపాఠశాలల్లో చేర్పించటం, తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్థక సభా లో పరీక్షలు రాసి పట్టాలు అందుకోవటం మంచి పరిణామమని అన్నారు. ప్రభుత్వం వేదానికి తగిన ప్రోత్సహం అందించాల్సిన అవసరం ఉందని, బ్రాహ్మణ వర్గాలను ప్రభుత్వం ఆదుకోవాలని, వేదపండితులకు విశ్వాసరం కల్పించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, అదే విధంగ అసెంబ్లీలోనూ బ్రాహ్మణుల కోసం మాట్లాడు తానని హరీశ్‌రావు భరోసా కల్పించారు. అయితే వివిధ వేద పాఠశాలల్లో చదువుతున్న వేదాల్లో రాణిస్తూ 95శాతంపైగా మెరిట్ సామర్థ్యం ఉన్నవారికి ఈ సభా వారు వేద విద్యార్థులకు పరీక్షలు ఈ రామభద్రుని ఆలయం వద్ద నిర్వహించి చివరి రోజున పట్టాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్థక సభా అధ్యక్షులు రాధాకృష్ణశర్మ, శ్రీరామభద్ర ఆలయ వ్యవస్థాపకులు బి.సంతోష్‌శర్మ, పలువురు వేదపండితులు, ఆ సభా కమిటీ కార్యవర్గం వారు స్థానిక మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, బిజెపి నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్, సాయిబాబు, పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదు విచారణను వేగవంతం చేయాలి : ఎస్పి నారాయణరెడ్డి



,కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఆకస్మీకంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలిస్తున్న వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి,

**,కోట్‌పల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త;**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదును సకాలంలో స్వీకరించి విచారణను వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె, నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేసి మొదట పరిసరాలను ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్‌టీమ్‌ను పరిశీలించారు. స్టేషన్‌లో రోజువారిగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూట్‌బుక్స్, తదితర రికార్డులను, కేసు డైరీలను ఇతర పరిపాలనా సంబంధిత పత్రాలు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ. పోలీసు స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళ్ళలో దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలన్నారు. ఏవరైనా 100,కు కాల్ రాగనే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలన్నారు. సైబర్ నేరాలు, మరియు మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాలను ఆత్మ హత్యలను మరియు రోడ్డు ప్రమాదలను గణనీయంగా తగ్గించవచ్చాని అయన సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీర్చాలన్నారు.ప్రజా పిర్యాదులతో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ తనిఖీ వ్యవస్థలో పారదర్శకతను జవాబుదారీతనాన్ని పెంచడానికి దోహద పడుతుందన్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది శాంతిభద్రల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ధరూర్ సిఐ రఘురామ్, ఎస్సై శైలజ, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు,

## షాద్‌నగర్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**- హాజరైన మతపెద్దలు, మైనార్టీ నేతలు, యువకులు**

**- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**


ఘనంగా జరుపుకున్న మిలాద్ ఉన్ నబీ వేడుకలు..

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**

మనిషి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేసిన మహనీయుడు మహ్మద్ ప్రవక్త అని స్థానిక మైనార్టీ నేతలు, మత పెద్దలు అన్నారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా బైక్ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని పటేల్ రోడ్డులోని మసీద్ నుంచి మొదలైన ఈ ర్యాలీ షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్‌లోని ముఖ్య వీధుల్లో నుంచి ఫరూఖ్‌నగర్‌లోని మసీద్ వరకు చేపట్టిన ఈ ర్యాలీకి ముస్లీం మత పెద్దలు, మైనార్టీ నేతలు, యువకులు, చిన్నారులు భారీగా తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా ఇస్లామిక్ కవితలను, పాటలను ఆలపించి ఇళ్లనూ, మసీదులను దీపాలతో అలంకరించారు. అనంతరం పలువురు మైనార్టీ నేతలు అల్పహార వీదులను అందజేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ... మిలాద్ ఉన్ నబీ అనేది ఇస్లామిక్ పండుగని, ప్రవక్త మహ్మద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ వేడుకలను జరుపుకుంటామన్నారు. ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది శాంతి, దయ, కరుణ వంటి ఆయన బోధనలను పాటించాలని పలువురు యువకులకు వారు సూచించారు. షాద్‌నగర్‌లో జరిగిన ఈ వేడుకలు హిందు ముస్లీం ఐక్యతను చాటి చెప్పేలా జరిగాయని, గత వారంలో గణేష్ ఉత్సవాలు ఉన్నందునే ఈ శుక్రవారానికి మార్చుకొని వేడుకలను జరుపుకోవడం జరిగిందని వారు వివరించారు.

**భారీగా పోలీస్ బందోబస్తు...**

షాద్‌నగర్‌లో జరిగిన ఈ వేడుకలకు ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పటేల్ రోడ్డు నుంచి మొదలైన ఈ ర్యాలీకి అడుగడుగునా పోలీసులు బందోబస్తు నిర్వహించి ప్రశాంతంగా జరిగే విధంగా చూశారు. ర్యాలీ అనంతరం ఏసీపీ లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ... పట్టణంలో నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారని, హిందు ముస్లీం ఐక్యతను చాటి చెప్పేలా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ర్యాలీకి సహకరించిన పోలీసులను మైనార్టీ నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ ర్యాలీలో ముస్లీం మత పెద్దలు, నేతలు, యువకులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## నిండుకుండలా మల్లయ్య చెరువు

**-నీట మునిగిన పంట చేళ్లు..**

**పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**


నిండుకుండలా మారిన మల్లయ్య చెరువు.

**నందిగామ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నందిగామ మండలం మల్లయ్య చెరువు నిండుకుండలా మారింది. ఎన్నో ఏళ్ల తర్వాత చెరువు నిండడంతో చుట్టూర ఉన్న రంగాపూర్, సల్వేంద్రిగూడ, సిడి తండా, తాటిగడ్డ తండా, ధన్సింగ్ తండ పరిసర గ్రామాల ప్రజలు ,రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువు పూర్తిగా నిండడంతో కొంతమంది రైతుల వ్యవసాయ పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. భూగర్భ జలంలో పుష్కలంగా నీరు చేరడంతో బోరు బావులకు డోకాలేదని తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపిలేని వర్షానికి కుంటలు, వాగులు, వంకలు, నిండి పొంగి ప్రవహిస్తున్నాయి.

## అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టండి

**- ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి**



సమావేశంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి.

**తాండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యాదగిరి అధ్యక్షతన మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై.. అధికారులతో ముఖాముఖీగా మాట్లాడారు. వార్డులలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సరఫరా, వీధి దీపాలు, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థపై ఆరా తీశారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని చెత్త సేకరణ కొరకై వాహనాలకు అవసరమైన మరమత్తులు చేయాలని కమిషనర్‌కు సూచించారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుండి వస్తున్న ఆదరణ, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డు ఆఫీసర్ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు వార్డు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలపై పూర్తి అవగాహన ఉండాలని వార్డు ఆఫీసర్‌లకు సూచించారు. వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, కాంట్రాక్టర్‌లు పూర్తి సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనుల్లో పురోగతి సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న ద్విచక్ర వాహనాల వేలం

**మేడ్చల్, సెప్టెంబర్ 12. ప్రభాతవార్త ః**

మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిద కేసుల్లో జప్తు చేయబడిన మూడు ద్విచక్ర వాహనాలను ఈ నెల 16న వేలం వేయనున్నట్లు మేడ్చల్ ఎక్సైజ్ సీఐ నవనీత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16న ఉదయం 11 గంటలకు మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. అసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని, ఇతర వివరాలకు 8712658740 నంబరులో సంప్రదించాలని కోరారు.

## సమాజంలో వెలుగులు నింపేది ఉపాధ్యాయులే

**-ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**షాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సమాజంలో అజ్ఞానం అనే చీకటిని తొలిగించి వెలుగులు నివేది ఉపాధ్యాయులే ఆని, పవిత్రమైన వృత్తికి న్యాయం చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానసభను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ఉపాధ్యాయులు మనకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. క్రమశిక్షణతో విద్యను పూర్తి చేసుకొని జీవితంలో సమ ఉచిత స్థానంలో స్థిరపడ్డప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు సంఘంలో గౌరవం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని కోరారు సమాజంలో చెడును పారదోలడంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులను అన్ని విదాలుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులే వ్యవహరించాలన్నారు. విద్యార్థులను అన్ని విదాలుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులే అని అన్నారు. విద్యార్థులు మంచి కావాలన్న, చెడుకావలాలన్న ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుం దీని అన్నారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులు జి. కృష్ణయ్య, కె. విమలమ్మ, మాన్జుల, బి. మాధవీలత. ఈ. శివప్రసాద్. రాఘవేందర్, లక్ష్మణ్, శకుంతల, కవిత, భాగ్యలక్ష్మి, సింహాచలం, వెంకటమ్మ, సుజాత, పార్వతి, శ్రీశైలం, శ్వేత, విజయేందర్. రేవతిదేవి. సౌజన్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అపర్ణ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంఈవో లక్ష్మణ్ నాయక్, పీఆర్ యూ మండలాధ్యకుడు డేవిడ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు నర్సింహులు, నాయకులు రాహుల్ గుప్తా, జనార్దన్ రెడ్డి, అశోక్, చెన్నయ్య, శుభాష్ రెడ్డి, బాల్ రాజు, మహేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లింగం, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే

**మునిపల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణరైతాంగ సాయుధపోరాటాన్ని వక్రీకరిస్తూ మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని సిపిఐ జిల్లాసహాయకార్యదర్శి ఎం.ఎ. రెహమాన్ అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా బుదేరా గ్రామంలో వారోత్సవసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాడి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.సంజీవరెడ్డి, చింత గంగయ్య, వెంకట్, మల్లేశం, మహాత్మ, విజయ్, మానయ్యా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్య తీర్చాలని గ్రామస్థుల వినతి

**గజ్వేల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామం నుండి గజ్వేల్-వెంకట్రావుపేట పిడబ్ల్యూడి రోడ్డుకు రావడానికి ఉన్న రహదారి పూర్తిగా గుంతలమయమైందని, వెంటనే మరమ్మతు చేయాలని కోరుతూ శుక్రవారం గజ్వేల్ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్థులు అందరు కలిసి గజ్వేల్ ఆర్డీవో, ఆర్‌అండ్‌బి డిఈలకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ గజ్వేల్ మండలం లోనే అతిపెద్ద గ్రామమైన అహ్మదీపూర్ గ్రామం నుండి చదువుకోసం విద్యార్థులు, పనుల నిమిత్తం ప్రజలు నిత్యం గజ్వేల్, సిద్దిపేట పట్టణాలకు ప్రయాణాలు చేస్తారని అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు గుంతలమయంగా మారినా, ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రోడ్డునిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. అలాగే రానున్న బతుకమ్మ, దసరాపండుగ సందర్భంగా మహిళలకు ఇబ్బంది కలుగకుండా గ్రామంలో, చెరువుకట్టపై వెంటనే విద్యుత్‌దీపాలను బాగుచేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ అహ్మద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు రామాగౌడ్, సత్యగౌడ్, మహిపాల్‌రెడ్డి, సాకలి శ్రీనివాస్, బాలయ్య, కిష్టారెడ్డి, రాములుగౌడ్, గోపాల్‌రెడ్డి, మంద యాదగిరి, సంజీవరెడ్డి, లచ్చిరెడ్డి, బస్వరాజు కనకయ్య, కొండల్‌రెడ్డి, కరుణాకర్, ప్రశాంత్, భూపతి, నర్సింలు, రవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో ఫ్లెక్సీల గోల

**గజ్వేల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
బిజెపిలో ఫ్లెక్సీల గోల తెరపైకి వచ్చింది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ జిఎస్టీ తగ్గింపుపై గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేస్తున్న ఎంపి రఘునందన్‌రావుకు సంబంధించిన ఫ్లెక్సీని ఏర్పాటుచేయగా బిజెపి మండలాధ్యక్షుడు అశోక్ గౌడ్ ఫోటో లేకపోవడంతో తన అనుచరులు ఫెక్సీని తొలగించారు. దీంతో బిజెపి కార్యకర్తల మధ్య కాసేపు మాటలయుద్ధం నడిచింది. ఈవిషయాన్ని బిజెపి యువనాయకుడు గాడిపల్లి అనూఫ్ ఫ్లెక్సీ విషయాన్ని ఎంపి రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్ళారు. ఇదిలా ఉండగా బిజెపిలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ చేరడంతో అది జీర్ణించుకోలేక కొంత మంది బిజెపి నాయకులు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

## దేశబోయిని నర్సింలును అభినందించిన నర్సారెడ్డి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
ఉస్మానియా యూనివర్సిటీ సోషయాలజీ డిపార్ట్మెంట్‌లో డాక్టరేట్ పొందిన దేశబోయిని నర్సింలును గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్, సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, చెప్యాల శేఖర్, సొక్కం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు 2బిహెచ్‌కె కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో తెల్లాపూర్ మునిసిపల్ పరిధిలోని కొల్లూరు 2బిహెచ్‌కె కాలనీల్లో మౌలిక వసతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొల్లూరు 2బిహెచ్‌కె గృహాలను మోడల్‌కాలనీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాలనీలో బస్తీ దవాఖానాలో రాత్రివేళల్లోకూడా అత్యవసరవైద్యసేవలు అందుబాటులో ఉండేలా డాక్టర్లు, సిబ్బంది విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఓకు సూచించారు. విద్యార్థుల అవసరాన్నిబట్టి ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించే అవకాశం పరిశీలించాలని కలెక్టర్ డిఇఓను ఆదేశించారు. కాలనీల భద్రతదృష్ట్యా పోలీస్ అవుట్‌పోస్టు ఏర్పాటుచేయాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి చలపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి నాగానిర్మల, జిల్లా సంక్షేమ అధికారిణి లలితాకుమారి, ఆర్టీసీ అధికారులు, జిల్లా సహకార అధికారి, విద్యుత్‌శాఖ అధికారులు, ఆర్‌సిపురం తహసీల్దార్, జిల్లా పౌరసరఫరాలశాఖ, లీడ్ బ్యాంక్‌మేనేజర్, పోస్టల్‌శాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్, పలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**నర్సాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు ప్రతిభ గురుకుల కళాశాలను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా కళాశాలలోని గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించి విద్యార్థులకు భవిష్యత్తులో రాబోయే పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను సర్దుబాటు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అదేవిధంగా డైనింగ్ హాలును పరిశీలించి భోజనాన్ని పరిశీలించారు. కూరగాయలు, వంటసామగ్రి, వంటకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయ్, కళాశాల సిబ్బంది, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు హబీబ్ ఖాన్, బండారి గంగాధర్, రాధాకృష్ణ, యువనాయకులు రవియాదవ్, సాయిచరణ్‌గౌడ్, శివాజీనాయక్, లొంక చందు, పాఠశాలసిబ్బంది తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయండి

**-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములుకోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లాకలెక్టర్ ప్రావీణ్యను కోరారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ప్రావీణ్యకు కొండాపూర్ రైతులతోకలిసి వినతిపత్రం అందజేశారు. కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి, మాచేపల్లి, గంగారం శివన్న గూడెం, రాంపూర్ తండా గ్రామపరిధిలో పేద రైతులు కోల్పోతున్న భూములపై జీవనం కొనసాగిస్తున్నారని, పట్టా భూములు ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు మరమ్మతులో కోల్పోకుండా పేదరైతులను కాపాడాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాణిక్ ప్రభూ, రుక్మోదిన్, గోవర్ధన్‌రెడ్డి, వినోద్, రాజు, ఆంజనేయులు, ప్రేమానందం, సత్యానందం, ప్రకాష్, అంజిరెడ్డి, జయేందర్, నర్సింలు, మహేష్, పరమేశ్వర తదితరులు ఉన్నారు.

## 30వరకు స్పాట్ అడ్మిషన్లు

**కొండపాక, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
ఐటిఐలో చేరడానికి ఈ నెల 30 వరకు చివరి అవకాశం కల్పించినట్లు ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025, 2026 సంవత్సరంలో ఎటిసిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నమన్నారు. గత సంవత్సరాల్లో తరగతులకు హాజరుకాని వారిస్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కోసం ఈ నెల 30 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందవచ్చునని అయన వివరించారు.

# నూతన భవనం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-లింగంపల్లి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య**

**మునిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
గురుకులపాఠశాల నూతనభవన నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధంచేయాలని జిల్లాకలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం లింగంపల్లిలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పాత డార్మిటరీ బ్లాక్ కూలినభవనప్రాంగణంలో కొనసాగుతున్న పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపుకలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి సందర్శించారు. కూలినభవనప్రాంగణంలో కొనసాగుతున్న పనుల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం చేపట్టిన సహాయక కార్యక్రమాలపై సమీక్షజరిపి, శిథిలాలను తొలగించే ప్రక్రియను వేగవంతంచేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవననిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత కోసం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్‌లకు ఆదేశించారు. విద్యార్థుల తాత్కాలికవసతికి ఎటువంటి ఇబ్బందులులేకుండా, అందుబాటులో ఉన్న తరగతిగదులు, హాస్టల్‌గదుల్లో వసతి ఏర్పాటుచేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సి కార్పొరేషన్ రామాచారి, జహీరాబాద్ ఆర్‌డిఓ దేవుజా, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, గురుకులపాఠశాల అధికారులు పాల్గొన్నారు.



కూలిన భవన శిథిలాలను తొలగింపు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

## రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే**

**నారాయణఖేడ్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్యకి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు ఉన్నారు.

## ఎరువుల చిచ్చు.. మహిళారైతుల మధ్య ఘర్షణ



చిన్నశంకరంపేటలో ఎరువుల కోసం క్యూలైన్లో నిల్చున్న రైతులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
యూరియా ఎప్పుడు ఇస్తారో... అని తెలియక యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నశంకరంపేటలోని సహకార సంఘం వద్ద రైతులు, మహిళలు పెద్ద ఎత్తున యూరియా టోకెన్ల కోసం నిల్చున్నారు. పురుషులకు, మహిళలకు వేరు వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఒక మహిళా రైతు లైన్లో నిలబడి ఒక బస్తా తిసుకొని, మరోక బస్తా తిసుకుంటుండంతో అక్కడ ఉన్న మహిళా రైతుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఆగ్రహంతో ఒకరిని ఒకరు కొట్టుకున్నారు. అక్కడ ఉన్న రైతులు మందలించి వారిని పంపించారు. పోలీసుల సమక్షంలో రైతులకు యూరియాను అందించారు.

## రైతులకు తక్కువఖర్చుతో ఎక్కువదిగుబడి



నానోయూరియా పిచికారిని పరిశీలిస్తున్న ఏఈఓ మజీద్

**వెల్దుర్తి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
వ్యవసాయ రైతులకు నానోయూరియా పిచికారితో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని మండల ఏఈఓ మజీద్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ రైతు నర్సింలు పొలంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా ఒక ఎకరాకి 500 అవసరమన్నారు. నానోయూరియా సాధారణ యూరియా కంటే తక్కువ ధర, ఎక్కువ నత్రజని మొక్కకి అందిస్తుందని ఆయన అన్నారు. దీనివల్ల రైతుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని ఏఈఓ మజీద్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు తోట నరసింహులు. ఏవోలు వందన. సాయికిరణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు



చిన్నశంకరంపేట-సూరారం రోడ్డులో భారీ వాహనం వెళ్తుంటే ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణం నుండి మండల పరిధి సూరారం వరకు వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇటీవల రుద్రారం, చిన్నశంకరంపేట శివారులో శ్రీరాజ్ స్టీల్ పరిశ్రమ నెలకొల్పడంతో భారీ వాహనాల రాకపోకలు పెరిగాయి. ఈ రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఒక వాహనం వెళ్తే మరో వాహనం వెళ్లలేని పరిస్థితి నెలకొందని ప్రజలు, స్థానికులు వాపోతున్నారు. ధర్పల్లి, సూరారం, భాగీర్తిపల్లి గ్రామాల నుండి వివిధ పనులనిమిత్తం ప్రజలు, విద్యార్థులు రోజూ చిన్నశంకరంపేట పట్టణంలోని పాఠశాలకు, కళాశాలలకు ఈరోడ్డు వెంటే ఆటోలలో వస్తుంటారు. ఇరుకురోడ్లతో తరచూ ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డును విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

**-జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి**

**-జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సుహాసినిరెడ్డి, ఆంజనేయులుగౌడ్, అశోక్‌గౌడ్

**నర్సాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
తన గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఎంచుకొని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ తన సొంత నిధులతో గ్రామ ప్రజల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా వృద్ధులకు చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారు గంగాధర్, శ్రావణ్ కుమార్ సుధీర్‌కుమార్ గౌడ్, సాయి గౌడ్, రవీందర్ యాదవ్, ఆంజనేయులు, రామా గౌడ్ దాడిగా నరేష్, మహేష్ భూమయ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పమర్శించిన ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మాసాయిపేటలో అనారోగ్యానికి గురైన కృష్ణగౌడ్ కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన అంజయ్య శేషని బలమని పోచమ్మ కుటుంబ సభ్యులు పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగదీష్ గౌడ్ మాసాపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలి

**-వ్యవసాయ కార్మికసంఘం ప్రధానకార్యదర్శి వెంకట్**



జహీరాబాద్‌లో ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న మహిళా రైతులు

**జహీరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
యుపిఏ ప్రభుత్వం తెచ్చిన హయాంలో తెచ్చిన 2013 భూసేకరణచట్టం ప్రకారం నీమ్జ్ భూబాధితులకు నష్టపరిహారం అందించాలని అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెంకట్ అన్నారు. శుక్రవారం నీమ్జ్‌లో భూములు కోల్పోతున్న భూబాధితులతోకలిసి పట్టణంలోని నీమ్జ్ భూసేకరణ, ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం మూడు రేట్లు (ఒక ఎకరానికి కోటి నుంచి కోటిన్నర రూపాయలు) చెల్లించాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హయాంలో యుపిఎ ప్రభుత్వంతెచ్చిన 2013భూసేకరణచట్టం ప్రకారం కాకుండా మాజీముఖ్యమంత్రి కెసిఆర్ 2017లో తీసుకువచ్చిన భూసేకరణచట్టంప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామనడం ఏమిటని, యుపిఏ ప్రభుత్వం తెచ్చిన భూసేకరణచట్టం ప్రకారం కాకుండా కెసిఆర్ తెచ్చిన చట్టంప్రకారం చెల్లిస్తే సోనియా తెచ్చిన చట్టాన్ని అవమానించినట్లుకాదా అని సిఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వ్యవసాయ భూములు, వ్యవసాయ కార్మికులకు నెలకు 2 లేదా ఒకేసారి 5 లక్షల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. నీమ్జ్‌లో 2తండాలు పూర్తిగా కోల్పోతున్న దృష్ట్యా ఆగిరిజనులకు ఇతర ప్రాంతాల్లో కాలనీలు నిర్మించి 10లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు.

**కార్పొరేటర్లకు ప్రతినిధి నరేంద్ర మోడీ...**

దేశంలోని బడా కార్పొరేటర్లకు, కంపెనీలకు మతోన్మాదానికి ప్రతినిధిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యవహరిస్తున్నారని వెంకట్ విమర్శించారు. అంబానీ, ఆదానీలకు సేవకుడిగా నరేంద్రమోడీ మారారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2000 భూసేకరణచట్టానికి వ్యతిరేకమని ఈచట్టాన్ని మార్చుకునే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడంతో మాజీ సిఎం కెసిఆర్ 2017 భూసేకరణ చట్టాన్ని మార్చారని గుర్తుచేశారు. నీమ్జ్‌లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం అందేవరకు నిరసనలు, ధర్నాలుచేపట్టడంతోపాటు పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామచంద్‌తోపాటు భూములుకోల్పోతున్న రైతులు తదితరులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సందర్భంగా నారాయణఖేడ్ సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు సంతోష్, కాన్షీరాం, రాఘుస్వారాజ్, చింటు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో...**



ఏచూరి వర్ధంతి జరుపుకుంటున్న సిపిఎం నాయకులు

**కొండాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆఫీస్‌లో సీతారాం ఏచూరి ప్రథమవర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు వెంకన్న, అనిల్, అర్జున్, ఎల్లేష్ నాయకులు రామ్‌చందర్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**



ఏచూరి ఫోటోకు నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

**సదాశివపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
కష్టజీవులనేత కార్మికవర్గ పక్షపాతి మార్క్సిస్టు మహాయోధుడు రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిరంతరం పోరాటాలు నిర్వహించిన సీతారాం ఏచూరి అని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈరోజు సదాశివపేట ఆఫీస్ దగ్గర సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిసభలో ఏచూరి ఫోటోకు ప్రప్రవీణ్‌కుమార్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**



నివాళులరిస్తున్న సిపిఎం నాయకులు

**వెల్దుర్తి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తిలో శుక్రవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించి వర్ధంతి జరుపుకున్నారు. ఆయన చేసినసేవలు వారు నెమరేసుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
బిజెపి పార్టీ అధ్వర్యంలో పక్షం రోజుల పాటు పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లో మండలంలో సేవాపక్షంలో బాగంగా మండల స్థాయి కార్యశాల కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి బాదే బాల్‌రాజ్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములునాయక్, మండలపార్టీ అధ్యక్షులు నీలి నాగేష్, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు యాదగిరి, నర్సింలు, నాగేష్‌గౌడ్, రాజేష్, శ్యామ్‌గౌడ్, భాస్కర్, శ్రావణ్‌గౌడ్, గూడెంగడ్డ బూత్ అధ్యక్షులు మహేందర్, నాగరాజు, మల్లేష్, గణేష్, సదానందం, దుర్గాప్రసాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ మెగాలోక్ అదాలత్

**కొండాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
నేడు జాతీయ మెగాలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్‌బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రతించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్సై

**మునిపల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**
ఈ నెల 13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మునిపల్లి ఎస్సై రాజేష్‌నాయక్ తెలిపారు. లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉంటుందన్నారు. చిన్నకేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా తమకేసులలో రాజీ కావాలనుకున్నవారు పోలీస్ అధికారులను సంప్రతించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.


మురికి కాలువను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: మెదక్ మున్సిపాలిటీలోని గోల్కొండ వీధి, గాంధీ నగర్‌లో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇళ్లల్లోకి నీరు చేరిన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మెదక్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో లోతట్టు ప్రాంతాలలో అధిక వర్షాలు కురవడంతో వరద నీరు వచ్చి చేరుతుందని, తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తున్నామన్నారు. మురికి కాలువల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చుంచనకోట అడవి పక్కన హైనా, జూకాల్ ఆనవాళ్లు


జంతు పాదాలను గుర్తిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు

చేర్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : మండలంలోని చుంచనకోట అడవి పక్కన హైనా, జూకాల్ పాదాల ఆనవాళ్లను గుర్తించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు తెలిపారు. కొద్ది రోజులుగా చిరుత లేక హైనాన లేగదూడపై దాడి చేసి చంపేసిందని, అప్పటి నుండి విచారణ చేపడుతున్న క్రమంలో శుక్రవారం విధుల్లో భాగంగా బీట్ ఆఫీసర్ రాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్‌తో కలిసి చుంచనకోట అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా ఓ రైతు హైనాని చూసానని తెలపడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించగా అది కుక్క జాతికి చెందిన హైనా, జాకల్ పాదాలుగా గుర్తించినట్లు తెలిపారు. అలాగే అడవి ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను చూడగా ఎటువంటి అటవి జంతువు కనిపించలేదని, చిరుత ఆనవాళ్ళు కూడా లేవని తెలిపారు. రైతులు పశువులను అడవి దగ్గరలో కాకుండా ఇంటి పరిసరాల్లో కట్టేసి ఉంచుకోవాలని సూచించారు. చుట్టు పక్కల రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రాణహాని కలిగించే జంతువులు కనిపించిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

## పాఠశాలలో పందులు...ఇబ్బందుల్లో విద్యార్థులు



కొమురవెల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పందులు స్వైరవిహారం చేస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. అసలే వర్షకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడుతుంటే పాఠశాలలో పందులు తిరుగుతుండడంతో ఎక్కడ విద్యార్థులకు వ్యాధులుసోకుతాయోనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో పందులు విచ్చల విడిగా తిరుగుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాల ఆవరణలో పందుల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలి

చిన్నకోడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 15న నిర్వహించే ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పెర్క పరశురాములు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కొలిమి మల్లేశం, మాదాసు బాబు, గాజుల అనంద్, కొట్టేపల్లి పరశురాములు, గాజుల రవి, గాజుల శేఖర్, ఎర్ర రాములు, పాల్గొన్నారు.

## ఋణమాఫీ చేయకుంటే ఆందోళన ఉధృతం



నిరాహారదీక్షలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేముల అశోక్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రైతు ఋణమాఫీ చేయకుంటే పార్టీలకతీతంగా ఉద్యమం కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం మందు రైతు ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహారదీక్షలు శుక్రవారంతో మూడవ రోజుకు చేరుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌కు చెందిన రైతులు కంట్లం గౌరీశంకర్, కంట్లం శివకుమార్, రాచకట్ల నర్సింహ్మా, కొరిని రాములు, పూస సత్యనారాయణ, చిలుగూరి ఆనంద్‌లు దీక్షలో కూర్చుకున్నారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని దీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు రైతు ఋణమాఫీపై గొప్పలు చెప్పుకుంటూ ప్రసంగించారని అర్హులైన రైతులకు ఇప్పటి వరకుమాఫీ కాకపోవడం అన్యాయమన్నారు. ఘట్‌కేసర్ సొసైటీలో ఋణాలు పొందిన 1,189 మంది రైతులకు ఇంకా ఋణాలు మాఫీ చేయలేదని దీనిపై రాజకీయాలకు అతీతంగా ఆందోళన మరింత ఉధృతం చేయాల్సిన అవసరముందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం దీక్ష చేస్తున్న రైతులకు పళ్లరసాలు అందజేసి దీక్షను విరమింపచేశారు. శనివారం నిరాహారదీక్ష శిబిరం వద్దకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేయనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, బీరెడ్డి స్రవంతి కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు కొమ్మిడి శోభారాణి, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడిమహిపాల్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బసవరాజుగౌడ్, మాజీఉపసర్పంచ్ బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, ఎర్రోళ్ల మురళీ, వేముల మహేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

### డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్


మాట్లాడుతున్న నాగరాజ్ యాదవ్

సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త : బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగ రాజుయాదవ్ అన్నారు. సిద్దిపేటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, అధికారంలో ఉన్నంత కాలం నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు విద్యార్థులను,నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడపాలని చూస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట నిరుద్యోగులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకుల వలలో పడి నిరుద్యోగులు జీవితాలను నాశనం చేసుకొవద్దన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మితే ఆందోళనలు చేసి కేసుల పాలై ఉద్యోగాలకు దూరం అవుతారని తెలిపారు. గతంలో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా కోచింగ్ ఇప్పించి ఉచిత భోజనన్ని గ్రంథాలయం ద్వారా ఏర్పాటు చేస్తే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు పెట్టించినట్లు గ్లోబల్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. చిల్లర డ్రామాలకు బిఆర్ఎస్ నాయకులు తెరదించాలని లేదంటే ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కార్‌లో నిరుద్యోగులకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రెడ్డి మహేందర్‌రెడ్డి, గుండు వెంకట్, కల్లూరి నర్సింలు, కోరిమి రాజు తదితరులు పాల్గొన్నారు.


చెస్ పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

## జిల్లాస్థాయి చెస్ పోటీలు ప్రారంభం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : క్రీడలతో విద్యార్థులకు మేధాశక్తి పెరగడంతోపాటు శారీరక దారుఢ్యం వస్తుందని మండల విద్యాధికారి రాజ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పొన్నాల సమీపంలోని వికాస్ హైస్కూల్‌లో శుక్రవారం ప్రైవేటు పాఠశాలల జిల్లాస్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చెస్ ఆడటం వల్ల విద్యార్థులకు మేధాశక్తి పెరగడంతో పాటు చదువులో ఓపిక ఆలోచించేస్థాయి పెరుగుతుందన్నారు. పోటీలో 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుమోహన్, సిబిఎస్‌సి ప్రిన్సిపల్ ఉమా, ఉపాధ్యాయులు రవి, ఏలియాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త : మండల పరిధిలోని తడకపల్లి శ్రీవిద్యారణ్య అవాస విద్యాలయంలో శుక్రవారం సిద్దిపేట అగ్నిమాపక భద్రతా సిబ్బంది అగ్ని భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదం జరిగినప్పుడు...ఎల్పిజి గ్యాస్ లీక్ అయినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలకు కారణాలు, నివారణ, ప్రతిస్పందనపై వివరించారు. అగ్నిమాపక భద్రతా నియమాలు, నిబంధనలపై ప్రజెంటేషన్, అగ్నిమాపక యంత్రాలు, ఇతర ప్రదర్శనలు, అగ్నిభద్రతపై జ్ఞానం, నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అగ్నిమాపక అత్యవసర పరిస్థితులో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా ఉండే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 30 వరకు స్పాట్ అడ్మిషన్లు

కొండపాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : ఐటిఐలో చేరడానికి ఈ నెల 30 వరకు చివరి అవకాశం కల్పించినట్లు ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025, 2026 సంవత్సరంలో ఎటిసిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నమన్నారు. గత సంవత్సరాల్లో అడ్మిషన్‌పొంది తరగతులకు హాజరుకాని వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కోసం ఈ నెల 30 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందవచ్చునని అయన వివరించారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

కొండపాక, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సిఎంఒ శ్రీరంగనాథ్ అన్నారు. చిన్నకిష్టాపూర్ ఎంపిపిఎస్ పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం యూనిఫామ్ దాతలు ఎస్సై శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, పంజాల శ్రీకాంత్ గౌడ్, ప్రజాసంఘాల ప్రతినిధులు అర్థికసహకారం అందించిన వారిని ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం చిన్నశ్రీనివాస్, హెచ్ఎం బండి అశోక్, సుధారాణి, వెంకటేశం, రేఖ పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల్లో

## ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): మండలకేంద్రంలో ఈనెల 3,4 తేదీలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో అండర్-14,17 విభాగాలలో జరిగిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో జగదేవ్‌పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాలు 5, ద్వితీయ స్థానాలు 4 గెలుచుకొని మొత్తంగా పాఠశాలకు 9 బహుమతులను తీసుకురావడంతో పాటు అండర్-14 బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం, ఖోఖోలో ద్వితీయ స్థానం, అండర్-17 బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం, కబడ్డీ ప్రథమ స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ స్లీవరాజ్ ఉపాధ్యాయులతో కలిసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడి అనంతరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్‌జిఎఫ్ క్రీడల్లో గెలుపొందిన బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు


వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

కోహెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి కోహెడ నుంచి నారాయణపూర్ వెళ్లే రోడ్‌లోగల లెవెల్ వంతెనపై నుంచి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం పరిశీలించారు. అలాగే నారాయణపూర్ నుంచి విజయనగర్ కాలనీ వెళ్లే రోడ్డు ఎల్లమ్మ వాగుపైన చెక్ డ్యామ్ ప్రవహిస్తుండంతో ఆమె పరిశీలించారు. వంతెనల నీటిప్రవాహం తగ్గేవరకు మానిటర్ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. నీటి ఉధృతి తగ్గే వరకు రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు సూచించారు. ఎవరూ వాగు దాటే ప్రయత్నం చేయొద్దని అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అలాగే పాఠశాలలో నీరు నిలుస్తున్నట్లు గ్రామస్తులు తెలపగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

వైద్య రంగంలో జిల్లా ప్రగతిని ముందువరుసలో నిలిపేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం మండల మెడికల్ అధికారులతో పిహెచ్‌సిల ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్యులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదైతే వెంటనే వైద్యాధికారులు స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించాలని అవసరమైతే ప్రధాన ఆసుపత్రులకు పంపించి ఎలీసా పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందించాలన్నారు. డ్రై డే కార్యక్రమాలు విధిగా నిర్వహించాలన్నారు. పిహెచ్‌సి పరిధిలో సిసెక్షన్, నార్మల్ డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు సబ్ సెంటర్లను తనిఖీ చేయాలన్నారు. ఓపి రిజిస్టర్లను స్వయంగా మెడికల్ ఆఫీసర్లే నమోదు చేయాలన్నారు. సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా వైద్యాధికారి ధనరాజ్, డిసిహెచ్ఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం దేవుడు ఇచ్చిన వరం

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): రక్తదానం అనేది తోటి మనిషిని బ్రతికించడానికి దేవుడు ఇచ్చిన వరం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం చాలా సురక్షితమని, రక్త దాతలు ఏమైనా వ్యాధులతో ప్రమాదం పొంచి ఉంటే ప్రాథమిక దశలో గుర్తించవచ్చున్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతిరోజు ఎన్నో శస్త్ర చికిత్సలలోను, ప్రమాదం జరిగినప్పుడు, ముఖ్యంగా డెలివరీ సమయంలోనూ, సీజనల్ వ్యాధుల బాధితులకు రక్తం ఎంతో అవసరం ఉంటుందన్నారు. సమయానికి రక్తం దొరకక ఎందరో ఇబ్బందులు పడుతున్నారని, రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణ దాతలు అయినందుకు, ఆరోగ్య సమాజానికి మీరు అందిస్తున్న పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రక్తదానం చేయడానికి 54 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వివిధ కారణాల చేత 30 మందిని మాత్రమే ఎలాంటి వ్యాధులు లేని వారిని గుర్తించి రక్తం స్వీకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఆపిల్స్, అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, ఆర్ఎంఓ రాము, రాజేష్, డాక్టర్ మంజుల, పేతాలోజిస్ట్ డాక్టర్ భవాని, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, ల్యాబ్స్ టెక్నీషియన్స్ శివకిషోర్, విద్యాసాగర్, దేవేందర్, హెడ్ నర్స్ ఉమ, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మెహరాజ్‌భాను, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, రోటరీ క్లబ్, యువజన సంఘాల సభ్యులు, యువతీ, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధులకు చేతి కర్రలు అందజేత

నర్సాపూర్, రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధి రెడ్డి గ్రామంలో వృద్ధులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు చేతి కర్రలను అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచి అశోక్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహిత గంగాధర్, సుధీర్ కుమార్‌గౌడ్, సాయిగౌడ్, రవి యాదవ్, ఆంజనేయులు, దాడిగా నరేష్, మహేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్లు కిరాయికి తీసుకొని అమ్ముకునే మూఠా సభ్యుడి అరెస్ట్

### ఆరు కార్లు స్వాధీనం. పరారీలో మరో నలుగురు


వివరాలను వెల్లడిస్తున్న టూ టౌన్ సిఐ ఉపేందర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

కార్లు కిరాయికి తీసుకొని అమ్ముకునే మూఠలోని ఐదుగురు నిందితుల్లో ఒకరిని అరెస్టుచేసి ఆరు కార్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ టూ టౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం విలేకరులకు ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోడూరుకు చెందిన మిద్దెల మహేష్ (30), రాజన్న సిరిసిల్ల జిల్లా తంగెళ్లపల్లి మండలం బస్వాపూర్‌కు చెందిన బూరుగుపల్లి శేఖర్(26), రంగారెడ్డి జిల్లా చర్లపటేల్‌గూడకు చెందిన పట్నం నరేష్(23), అదే జిల్లాకు చెందిన మీరాపేట వాసి ధనవత్ మాత్ర, నల్గొండ జిల్లా పెద్దతండా దిలావర్పూర్‌కు చెందిన ధనవత్‌లు మూఠగా ఏర్పడి కార్లు కిరాయికి తీసుకొని అమ్ముతున్నారని తెలిపారు. ముఠాలోని 5 గురు వ్యక్తులు రోజుకు రూ. 1200 చొప్పున సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో కార్లు కిరాయికి తీసుకొని వినియోగించుకున్న తర్వాత కార్లను అమ్మడం, కుదవపెట్టి వచ్చిన డబ్బులను పంచుకోవడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. నరేష్ అనే వ్యక్తి మహేష్, శేఖర్‌లకు 5 కార్లను కిరాయికి ఇవ్వగా కొన్ని రోజులు కిరాయి ఇచ్చి తర్వాత ఇవ్వకపోవడంతో వారిని నిలదీయగా కొన్ని ఇబ్రహీంపట్నం ఏరియాలో ఉన్నాయని..కొన్ని అమ్మినం అని చెప్పగా నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పట్నం నరేష్‌ను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నంకి వెళ్లి 6 కార్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని వారి వద్ద మరో నాలుగు కార్లు ఉన్నాయని త్వరలోనే వారిని పట్టుకొని మిగతా కార్లను స్వాధీనం చేసుకుంటామని సీఐ ఉపేందర్ వివరించారు. కార్లు అద్దెకి ఇచ్చే యజమానులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్లు కిరాయికి ఇచ్చే సమయంలో పూర్తి వివరాలు సేకరించాలన్నారు. పరిచయం లేని వ్యక్తులకు కార్లు కిరాయికి ఇచ్చి మోసపొవద్దన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ ఉపేందర్‌తో పాటు ఎస్ఐ అసిఫ్, సిబ్బంది కనకరాజు, ప్రశాంత్‌రెడ్డి, వన్‌టౌన్ సిబ్బంది భూమలింగం, అఫ్జల్‌ను ఎసిపి రవీందర్‌రెడ్డి అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి




శామీర్‌పేట, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: శామీర్‌పేట గ్రామ పరిధిలో ఉన్న రాజీవ్‌రహదారి చౌరస్తాల వద్ద రోడ్డు ప్రమాదాలు నివారించటానికి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని, వాహనదారులు సహకరించాలని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శామీర్‌పేటలోని రాజీవ్‌రహదారి నల్సార్ చౌరస్తాను సందర్శించి వాహనాల రాకపోకలను ఆయన పరిశీలించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో అధికారులు స్పందించి పరిశీలించారు. ఈ రోడ్డు ప్రమాదాల విషయంపై మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి శామీర్‌పేట గ్రామ యువకులు, బిజెపి నాయకులు తీసుకవెళ్లి వినతిపత్రం అందించిన సంగతి తెలిసిందే. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌కు, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతిలకు వారు రోడ్డు ప్రమాదాలను నివారించాలని వినతిపత్రాలను అందించటం జరిగిన విషయం విధితమే. ఈ సందర్భంగా సందర్శించిన మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని, అంత వరకు వాహనదారులు సహకరించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రాజీవ్‌రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటామని వాహనదారులు జాగ్రత్తగా నడపాలని, యూటర్న్ వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. యూటర్న్‌ల వద్ద జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలను నడపాలని ఆయన వాహనదారులకు సూచించారు. దీనిలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మదుసూదన్, తూంకుంట మున్సిపల్ సిబ్బంది, మాజీ ఉపసర్పంచు ఎన్.రమేశ్, స్థానిక నాయకులు బి.శివ, డి.పవన్, వి.నర్సింహ్మారెడ్డి, రమేశ్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ అధ్యక్షతన నేడుశంకర్‌పల్లిమండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగాఎన్నికైన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. సమాజంలో గురువుల స్థానం ఉన్నతమైంది, ఎందుకనగా విద్యార్థులను సమాజాన్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడం ఒక ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవుతుందనివారివిలువ వెలకట్టలేదని వాళ్ళందరూ స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలిగంటి మధుసూదన్ రెడ్డి, ఎ మ్ సి చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, ఏఎంసీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఫస్ట్ లెర్న్ అకాడమీ ట్యూషన్ సెంటర్

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :

శంకర్‌పల్లిపట్టణంలోఫస్ట్‌లెర్న్ అకాడమీని శంకర్‌పల్లి పట్టణంలో శుక్రవారం ప్రారంభించారు. హైదరాబాద్‌లోనే అతి పెద్దదైన ఆఫ్‌లైన్ ట్యూషన్ సెంటర్ ఇక్కడ ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు ట్యూషన్ క్లాసెస్ అందుబాటులోఉంటాయని తెలిపారు. ఇక్కడ1:6 రేషియోను అనుసరిస్తారని అంటే ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ ఉంటారన్నారు. దీంతో ఒక్కో విద్యార్థిపై ప్రత్యేకమైన దృష్టిసారించే అవకాశం ఉంటుంది. అంతేకాదు ప్రతిరోజు పిల్లలు ఏం నేర్చుకుంటున్నారో తల్లిదండ్రులకు ప్రత్యేకమైన యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందిస్తారని తెలిపారు. మంచి ఉత్తీర్ణులైన, ప్రతిభ కలిగిన ట్యూటర్లు పాఠాలు చెప్తారు. ఇతర ట్యూషన్లతో పోలిస్తే ఇక్కడ పిల్లలు శ్రద్ధగా చదువుకునే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఈట్యూషన్‌లో తమపిల్లలనుచేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపాలని కోరారు.

## ప్రశాంతంగా ర్యాలీ నిర్వహించుకోవాలి: సిఐ



ఘట్‌కేసర్, సెప్టెంబర్12,ప్రభాతవార్త: మిలాద్‌ఉన్‌నబీ ర్యాలీని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి సూచించారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా జరగాల్సిన ర్యాలీ వారం రోజల పాటు వాయిదా వేయగా ఈనెల 14న మిలాద్‌ఉన్‌నబీ ర్యాలీ నిర్వహిస్తున్న మస్జీదు కమిటీ వారు సామరస్య వాతావరణంలో వేడుకను జరుపుకోవాలని సీఐ తెలిపారు. ర్యాలీ జరిగే మార్గంలో ఏలాంటి ఆటంకం కల్గజేయకూడదని అన్ని మతాల సభ్యులకు సూచించారు. సర్వ మతాల పండుగల సందర్భంగా జరిగే ఊరేగింపు, ర్యాలీలు ప్రశాంతగా జరిగేలా అందరూ సహకరించాలని ఇన్‌స్పెక్టర్ బాలస్వామి కోరారు. ఈసమావేశంలో ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి, హీనా, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మస్జీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్, చర్చీ ఫాస్టర్ కుమార్, ఆయా మతాలకు చెందిన 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి గర్భిణీకి ప్రాథమిక స్థాయి నుంచే వైద్య సేవలు


డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి,పాల్గొన్న వైద్య అధికారుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ప్రతి గర్భిణీకి ప్రాథమిక స్థాయి నుంచే వైద్య సేవలు అందించే బాధ్యత వైద్య అధికారులపై, సిబ్బందిపై ఉందని మేడ్చల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి స్పష్టం చేశారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలలో సంభవించే రక్తహీనత,హైబిపి, ఇతర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి బర్త్ ప్లానింగ్ చేయాలని ఆమె సూచించారు. అవసరమైతేసమయానికి రెఫరల్ చేయటం,ఎమర్జెన్సీ ట్రాన్స్‌పోర్టు సౌకర్యం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో మాతృమరణాలపై ఉపకమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈసమావేశంలో 2025-2026ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో నమోదు అయిన మూడు మాతృమరణాలపై సమగ్రంగా చర్చించటం జరిగిందన్నారు. ఈ విషయంపై వైద్య సమాచారం, హెల్త్ వర్కర్ల నివేదికలు, ఆసుపత్రుల్లో అందించిన సేవల వివరాలపై సమీక్షించటం జరిగిందన్నారు. మాతృమరణాలకు గల కారణాలను విశ్లేషిస్తూ సంబంధిత ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారుల, సూపర్‌వైజర్లు, మహిళా ఆరోగ్యకార్యకర్తలు, ఆశావర్కర్లతో సమీక్షించారు. పలు అంశాలపై ఈ సమావేశంలో ఆరా తీశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు కీసర,మల్కాజ్‌గిరి డివిజన్‌ల డాక్టర్ సత్యవతి, డాక్టర్ గీత, ప్రోగ్రామ్ అధికారి డా.మల్లీశ్వరి, డా.స్వర్ణలత, గైనకాలజిస్ట్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## తడిసి ముద్దవుతున్న మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి



వర్షానికి కురుస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి

**మర్పల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజికి ఆరోగ్యకేంద్రం కొద్ది పాటి వర్షం పడిన వర్షపు నీటికి భవనంపూర్తిగా కురువడంతో నీటి మయమై రోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజికి ఆరోగ్యకేంద్రంకు మండలంలోని పలు గ్రామాల రోగులురోజు వస్తూంటారు, మహిళలకు, గర్భిణీలకు వైద్యం అందడంతో పలు గ్రామాల రోగులు రోజు వస్తూంటారువైద్య సదూపాయాలు సక్రమంగా అందడంతో రోగులు అధికం గా వస్తున్న భవనం వర్షంకు తడవడంతో తొందరగా శిథిలావస్తకు చేరే అవకాశం ఉందనీ మరమత్తులు చేయాలనీ పలువురు కోరుతున్నారు. ఆసుపత్రీ ప్రహరి గోడ కూలి అక్కడక్కడ నుండి కుక్కలు, పందులకు నిలయంగా మారిందనీ ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలనీ పలువురు కోరుతున్నారు.

## అలరించిన ప్రభుత్వ కళాశాల ఫ్రెషర్స్‌డే



ఫ్రెషర్స్‌డే లో నృత్యం చేస్తున్న ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు అందరిని అలరించాయి. పట్టణంలోని భవాని గార్డేన్స్‌లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థు లు పాల్గొని సందడి చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు పర్యవేక్షణలో విద్యా ర్థులు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి పాండు, ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలక్ష్మి, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. లక్ష్యాన్ని ఏర్పరుచుకుని క్రమశిక్షణతో అధిరోహించాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జైపాల్, నాగమణి, పర్వతాలు, ఆకుల కృష్ణయ్య, విష్ణు, వెంకటయ్య, అలివేలు, రవి, లక్ష్మన్న, చంద్రశేఖర్, చైతన్య, శేఖర్, విజయ, రాజు, వేణు, సుశీల తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**చౌడపూర్ , సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాని నిర్వ హించి, ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని, స్వతంత్రంగా పరిశుభ్రతను పాటిం చాలని, సీజనల్ వ్యాధుల పట్ల శ్రద్ధ వహించాలన గ్రామ కార్యదర్శి రేణుక అన్నా రు. మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ లీడర్ రాజేందర్ రెడ్డి, గురుదే వ రెడ్డి, వెంకటయ్య, శ్రీరామ యూత్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, రామాం జనేయులు, అంబేద్కర్ యూత్ కమిటీ ప్రెసిడెంట్ చంద్రమోళి, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రకళ, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాఘవేందర్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిజన్స్ మీట్‌లో పరిగి సబ్ జైల్ సూపరిండెంట్‌కు అవార్డు



**పరిగి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**
తెలంగాణ పోలీస్ అకాడ మీ హైదరాబాదులో ఈనె ల 9 నుండి 11వ తేదీ వరకు నిర్వహించిన ఏడవ ఆల్ ఇండియా ప్రిజన్స్ డ్యూటీ మీట్ 2025 విభాగంలో పరిగి సబ్ జైలు సూపెరిండెంట్ యం. రాజ్ కుమార్ కు ఫ స్ట్ ఎయిడ్ (ప్రథమ చికిత్స) విభాగంలో బంగారుపథకాన్ని గెలుపొందారు. పోటీలు, వర్క్‌షాప్‌ల ద్వారా క్రమశిక్షణా నైపుణ్యాలను పెంచడానికి, వృత్తిపరమైన బంధాలను ప్రోత్స హించడానికి, దేశం అంతటా జైలు అధికారులను ఏకంచేసే ప్రతిష్టాత్మక జాతీయ కార్యక్రమాన్ని ఈ సారి హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో నిర్వ హించారు.. అంతర్‌రాష్ట్ర సహకారాన్ని బలోపేతం చేయడానికి నిర్వహించే ఈ పోటీలలో వరుసగా మూడోసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను గెలుచుకుందని, 21 రాష్ట్రాల పాల్గొన్న పోటీలలో తెలంగాణ రాష్ట్రం 21 బంగారు, నాలుగు వెండి , మూడు కాంస్య పథకాలను సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని పరిగి సబ్ జైల్ సూపరిండెంట్ యం. రాజ్ కుమార్ అన్నారు... అవార్డుల ప్రదా నోత్సవం లో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా , డిజిపి జితేందర్ , జైళ్లశాఖ సౌమ్యా మిశ్రా, పలువురు ప్రముఖ అధికారులు మీట్‌లో పాల్గొని అవార్డులు అందించారు.

## ఎరువుల గోదాంను జిల్లా వ్యవసాయాధికారి తనిఖీ



ఎరువుల గోదాంను పరిశీలిస్తున్న జిల్లావ్యవసాయాధికారి

**కొడంగల్, సెప్టెంబర్12ప్రభాతవార్త :** కొడంగలన మండలంలోని పీఏసీఎస్ ఎరువు ల గోదాంను జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం శుక్రవారం తనిఖీ చేసి రుద్రారం రైతు వేదికలో యూరియా పంపిణీని పరిశీలించారు. గోదాంలో నిల్వ ఉన్న ఎరు వుల నిల్వ స్తితి, సరఫరా. పంపిణీ విధానంపై ఆయన సమీక్ష నిర్వహించారు . రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పారదర్శకంగా ఎరువు లు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శంకర్ రాథోడ్, మండల వ్యవసా అధికారిణీ జి. తులసీ, పీఏసీఎస్ చైర్మెన్ కట్కం శివకుమార్‌గుప్త, ఏఈఓ శ్రీపతిరెడ్డి, పీఏసీఎస్ సీఈఓ రఘుపతి, ఇంచార్జ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే ప్రధాన భూమిక

### -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:**
నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రధాన భూమికగా అభివర్ణించారు కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి. విద్యతోనే సమస్థాభివృద్ది సాధ్యమని, విద్యను భోధించే గురువు చేతిలోనే రేపటి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నా రు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈఏడాది ఉపాధ్యాయ దినోత్స వం జరుపుకుంది. క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశా లలతోపాటు పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 30 ఉపాధ్యాయు లను లయన్స్‌క్లబ్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయ వృత్తిని ఎమ్మెల్యే కసిరెడ్డి కొనియాడారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులే నిజమైన సమాజ నిర్మా తలని ప్రశంసించారు. సమాజానికి అవసరమైన విజ్ఞానాన్ని రూపొం



ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు బోడ నరేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

దించే వ్యక్తులు ఉపాధ్యాయులన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ పాండు, క్లబ్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, జోన్ చైర్మన్ లింగయ్య, ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవరెడ్డి, నటరాజ్‌యాదయ్యగుప్త, సుధీర్‌రెడ్డి, చంద్రశేఖర్, రమే శ్, కొండల్‌రెడ్డి, పాండురెడ్డి, మధు, సత్యం, మధుసూధన్‌రెడ్డి, పిఆ ర్ఓ పాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### -మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్

**మేడ్చల్, సెప్టెంబర్ 12. ప్రభాతవార్త :**
ఈ నెల 17న పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే తెలంగాణ విమోచన దినోత్స వాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షు రాలు శైలజా హరినాథ్ పిలుపునిచ్చారు. బీజేపీ కార్యశాల, సేవా పక్షం కార్యక్రమాల నిర్వహణ కోసం మేడ్చల్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత్ స్వాతంత్రం సాధించిన తరువాత కూడా హైదరాబాదు సంస్థా నం భారత యూనియన్‌లో కలువకుండా నిజాం పాలనలోనే కొనసా గిందని తెలిపారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్‌లో చేపట్టిన సైనిక చర్య ద్వారా రజాకార్ల అణిచివేత జరిగి నిజాం పాలనకు ముగింపు పలికిందని పేర్కొన్నారు. దీంతో హైదరా బాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై తెలంగాణ చరిత్ర లో ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచిందని అన్నారు. అందుకు గుర్తుగా చేపడుతున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పార్టీ అధి ష్టానం సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్నదని తెలిపారు. నగరంలోని



మేడ్చల్‌లో నిర్వహించిన బీజేపీ సమావేశంలో పాల్గొన్న పార్టీ నేతలు

పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మేడ్చల్ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివె ళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీజేపీ ప్రధా న కార్యదర్శులు ప్రేమ్ దాస్, వంశీ విజయ్, నాయకులు అర్జున్, సర్వేశ్వర్‌రెడ్డి, రాజు, సత్యానారాయణరెడ్డి, హేమలతారెడ్డి, రాఘవరె డ్డి, సంతోష్, అనిత, శోభ, బాబు రాజు, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క కొడుకే.. కానీ తల్లిని వదిలి వెళ్లిపోయిన పవన్

### -గుండ్లపోచంపల్లిలో రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి
### -కన్నతల్లి విలపిస్తూన్న హృదయ విదారక దృశ్యం

**మేడ్చల్, సెప్టెంబర్ 12. ప్రభాతవార్త :**
బిడ్డ ఉద్యోగం సంపాదించి నన్ను అండగా నిలబడతాడు అనుకు న్నా.. కానీ ఇప్పుడు ఎవరి కోసం బతకాలి అంటూ విలపిస్తున్న గౌరమ్మ గుండె చీల్చే కేకలు గుండ్లపోచంపల్లిలో ప్రతి ఒక్కరి కళ్లలో కన్నీరు తెప్పిస్తున్నాయి. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన పవన్ అలియాస్ నరేష్ (21) గత వారం రోజుల క్రితం బైక్ మీద వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు మీద పడిపో యాడు. తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా కుటుంబం ప్రతీరోజూ ఆసుపత్రి గదిలో భగవంతుడి ప్రార్థనల్లో గడిపింది. కానీ ఈ నెల 11న గురువారం పవన్ చివరి శ్వాస విడిచా డు. నా కొడుకు లేస్తాడని అనుకున్న కల.. కళ్ల ముందే చెదిరి పోయిందని తల్లి కన్నీళ్లు ఆపుకోలేక విలపిస్తోంది.

**చిన్న వయసులో తండ్రి కోల్పోయాడు – తల్లే అన్నీ అయ్యింది**
పవన్ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయాడు. అప్పటి నుంచి తల్లి గౌరమ్మే అతనికి తండ్రిలా, తల్లిలా సాదింది. పారిశుధ్య కార్మికురా లిగా పని చేస్తున్న తల్లి కుటుంబాన్ని నెట్టుకొచ్చింది. ముగ్గురు అక్కలను సాకిన ఆమె చివరి ఆశలన్నీ పవన్ మీదే పెట్టుకుంది. ఈ ఒక్క బిడ్డ నన్ను నిలబెట్టాలి.. నాకు గర్వకారణం కావాలి అనుకున్న



కొడుకు అంత్యక్రియలకు తలకొరివి పట్టుకుని ముందు నడుస్తున్న తల్లి గౌరమ్మ

కలను ఈ ప్రమాదం ముక్కలుగా చేసింది. బీటెక్ చదువుతున్న పవన్ చదువుతో పాటు ఆటల్లోనూ చురుకుగా ఉండేవాడు. స్నేహితులను ఉత్సాహంగా గడిపే వాడు. ఇప్పుడు అతని లేని లోటు ఎప్పటికీ తీర్చుకోలేమని స్నేహితులు కన్నీళ్లు ఆపుకోలేకపోతున్నారు. పవన్ మృతితో గుండ్లపోచంపల్లిలో విషాతం వాతావరణం నెలకొంది. తల్లి గౌరమ్మ రోదనలు, అక్కల రోదనలు ఏడుపులు చూసినవారందరి గుండెలు భారంగా మారాయి. అతను బతికుంటే కుటుంబానికి ఆశ్రయం అయ్యేవాడని, కానీ అతని అదృష్టం ఇంత వరకే ఉందని ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకున్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత



మృతుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్12, ప్రభాతవార్త :**
తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో దిడ్డి వాగు దాటుతుం డగా గల్లంతై, మృతి చెందిన మొగులప్ప కుటుంబ సభ్యుల ను తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్‌రెడ్డి పరామర్శించి, తక్షణమే బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. సంఘటనకు గల కారణాలు స్థానిక నాయకుల ద్వారా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అనంతరం దిడ్డివాగుపై వర్షకా లంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో చిట్టినాడ్ ఫ్యాక్ట రీ యాజమాన్యంతో చర్చించి బ్రిడ్జి నిర్మాణ ప నులు వెంటనే ప్రా రంభించే విధంగా చూడాలని ఫ్యాక్టరీ యాజమాన్యంకు ఆదేశించారు. మల్కాపూర్ నుండి సంగెంకలాన్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపా దనలు పంపించడం జరిగిందని, ఈ రోడ్డు ప నులు పూర్తి అయితే సంగెంకలాన్ గ్రామంలో ఉన్న రెండు వాగులకు బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎక్స్‌గ్రేషియాతో పాటు భాదిత కుటుంబ సభ్యులలో ఒకరికి చిట్టినాడ్ ఫ్యాక్టరీలో ఉద్యోగంతో పాటు ప్రభుత్వం నుండి రైతుభీమా, తక్షణమే ఇందిరమ్మ ఇళ్ళు కూడా మంజూరు చేస్తామని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**ధారూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని మోమిన్ కలాన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి శ్రీనివాస్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంగా పాఠశాల విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కొరకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తరిగోపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు ప్రభాకర్ రావు, హెచ్ఎం బసిరెడ్డి, ఉపాధ్యాయులు మల్లేశం, అశ్విని, మాణిక్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మంతన్ గౌరెల్లిలో సీతారాం ఏచూరి వర్ధంతి

**యాచారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, మాల్ గ్రామాలలో సిపిఎం పార్టీ దివంగత జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా శుక్రవారం నిర్వహించారు. దేశ రాజకీయ రంగంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి లేని వెలతి స్పష్టంగా కనిపిస్తున్నది అని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, సిపిఎం మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కే తావునాయక్ మాట్లాడుతూ.. భారతదేశ రాజకీ య రంగంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యోధుల్లో ఒకరు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని మార్క్స్ సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయింపజేసి దోపిడి పీడన కుల వివక్ష అంటరానితనం ఉన్నంతవరకు ఎర్రజెండా ఎప్పుడు పేదలకు ఆచరించుకొని వర్గ పోరాటాల ద్వారానే భారత దేశ సమస్యలు పరిష్కారమైతావని అన్నారు. దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిన మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని కొనియాడారు. రాబోయే కాలంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశిం చి నడిచిన మార్గంలో ప్రజల సమస్యల పరిష్కారంకై వర్గ పోరా టాలు నిర్వహిస్తూనే సమ సమాజ స్థాపన కై నిరంతరం ఉద్య మాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్య దర్శులు కందుల శ్రీరాములు, బట్టు సత్యనారాయణ పార్టీ నాయ కులు కర్నాటి పెద్దయ్య, కే కుమార్, బట్టు జంగయ్య, ఎస్ రవి నాయక్ , గోపాల్, రాములు, సాయికుమార్, వెంకటయ్య, రాము లు, లక్ష్మయ్య, యాదయ్య, కవిత, మణెమ్మ , అశ్విని , మారెమ్, దశరథ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు టీషర్ట్ ,బెల్టులు అందజేత

**దోమ. సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



విద్యార్థులకు టీషర్ట్ అందిస్తున్న ఎంఈఓ వెంకట్

విద్యార్థులందరు చక్కగా చదువు కొని తల్లితండ్రు లకు పాఠశాలకు మంచి పేరు తీసు కురావాలని దోమ మండల విద్యాధి కారి వెంకట్ అన్నారు. శుక్రవారం నాడు దోమ మండలంలోనిచెర్లా తాండా మెట్టుగడ్డ తండా, పీర్లగుట్ట తండా, బ్రాహ్మణపల్లీ, గంజిపల్లీ తండా పాఠాశాలలను సందర్శించిపాఠశాలలో సందర్శించారు. పాఠశాలలో ఎంరోల్మెంట్ పాఠ్యపుస్తాకాలు, ఎండిఎం మేన్సెజ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, ఎఫ్ఆర్ఎస్ రోజువారిగా పంపడం ఎండిఎం మెనూ ఫాలో చేయడం వంట పరికారాలు క్లిన్ చేయడం సి గ్రెడ్ విద్యార్థులను గుర్తించిన అంశాలను పరిశీలించారు. టిఎల్ ఎం తో విద్యాబోదన చెయ్యడం విద్యార్థుల నోట్‌బుక్‌లో రోజువారి కార్యక్రమాలు, లైబ్రెరిబుక్స్ తదితర అంశాలు గురించి తెలుసుకు న్నారు. గంజిపల్లీ తండావాసి అయిన సురేష్ తాండాలో పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్, బర్, టీషర్ట్ తన స్వంత ఖర్చులతో అందజేశా రు. ఈ విషయంపై సూరేష్‌ను మండల విద్యాశాఖ తరుపున సన్మానించారు. బ్రహ్మాన్‌పల్లీ, గంజీపల్లీ పాఠశాలలో అక్షరవికాసం ఉల్లాస్ పుస్తకాలను మహిళాలకు అందజేశారు. ఈ కార్యక్రమములో కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు లాల్యానాయక్, నాగారాజు, కన్న య్య, కిష్టాపుర్ కాంప్లెక్స్ సిపిఆర్ తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేదలకు వరం కళ్యాణ లక్ష్మి



కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**నందిగామ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
నిరుపేద యువతులకు వరం కళ్యాణ లక్ష్మి పథకం అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ, చంద్రాయన్ గూడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చించేటి కృష్ణ గౌడ్, అగ్గి అశోక్, చిందం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి.. పర్యావరణాన్ని పరిరక్షించాలి

### మన్మర్రి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్



మన్మర్రి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి తల్లి బిడ్డలు మొక్కలు నాటుతున్న దృశ్యం

**షాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని మన్మర్రి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి ప్రాథమి క పాఠశాలలో కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏక్ పేడ్ మాకే నామ్ పథకంలో భాగంగా తల్లి బిడ్డ కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుండే పర్యావరణం పై అవగాహన కలిగి ఉండేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏక్ పేడ్ మాకే నామ్ పథకంలో తల్లి బిడ్డలు కలిసి మొక్కలు నాటే కార్యక్రమం తీసుకున్నారని తెలిపారు. నాటిన మొక్కకు విద్యార్థి తల్లి పేరు పెట్టి, ప్రేమానురాగాలతో సంరక్షించుకునేలా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటమ్మ, విద్యా ర్థులు, తల్లిదండ్రులు, లక్ష్మీ, శిరీష, చైతన్య, శ్యామలమ్మ, రవి, నాగేష్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**కొడంగల్, సెప్టెంబర్12ప్రభాతవార్త**
ఇటీవలే పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కాకర్యక్రమాన్ని నిర్వహించా రు. కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో నూతన జీహెచ్ఎంగా పదోన్నతిపై విచ్చేసిన జాక వెంకటేశం, స్కూల్ అసిస్టెంట్ మాథ్స్, స్కూల్ అసిస్టెంట్ సోషల్‌పై పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్‌రెడ్డి, నరహరిరెడ్డి, శ్రీనివాసులు, స్కూల్ అసిస్టెంట్ సోషల్ అబ్దుల్ హక్, వెంకటేశం తదితర ఉపాధ్యాయులను వికారాబాద్ జిల్లా గణిత ఫోరం, వికారాబాద్ జిల్లా సోషల్ ఫోరం పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, వేణుగోపాల్, బాకారం మల్లయ్య, సమ్యానాయక్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి వర్ధంతి



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కొడంగల్, సెప్టెంబర్12ప్రభాతవార్త**
సీపీఎం పార్టీ దుద్యాల మండల కమిటీ అద్వర్యంలో సీపీఎం పార్టీ కమ్యూనిస్టు దిగ్గజం సీతారం ఏచూరి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా నాయకు లు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ అల్ ఇండియా సెక్రటరీగా ప్రపంచ రాజకీయాల్లో సీతారం ఏచూరి చురుకైన పాత్ర పోషించారని, ప్రపంచదేశాల్లో కమ్యూ నిస్టు దేశాలకు ఇతర దేశాలకు అనేక రకాలుగా దిశ నిర్దేశాలు చేసిన ఘన చరిత్ర కలిగిన నాయకుడు సీతారం ఏచూరి అన్నారు. సిపిఎం పార్టీకి ఆయనలేని లోటు పార్టీకి చాలా నష్టం కలిగిందని సీతారం ఏచూరి చేసిన సేవలు పార్టీ ఉద్యమానికి ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మల్లేశం, రమేష్, చిన్నయ్య, శ్రీను, రబీందర్, అనసూజ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పరిగి టిజిఎస్ ఆర్టీసి డిపో నుండి యాత్రాదానం

### - వినూత్న సామాజిక సేవా కార్యక్రమం

**పరిగి టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రోడ్ల రవాణా సంస్థ (టిజిఆర్‌టిసి) సామాజిక బాధ్యతలో భాగంగా యాత్రాదానం" పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్ర మం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న పేద విద్యార్థులు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విజ్ఞాన విహారయాత్రలు చేయాలన్న తమ కోరికను నెరవేర్చు కునే అవకాశాన్ని పొందగలరు. పరిగి డిపో పరిధిలో కూడా ఈ యాత్రాదానం" కార్యక్రమాన్ని అమలు చేస్తూ, పేద, బలహీన వర్గాలకు సేవ చేయడం జరుగు తుందని డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. దాతలు (వ్యక్తులు, ఎన్నారైలు, కార్పొరేట్ సంస్థలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు) తమ / తమ కుటుంబ సభ్యుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాల వంటి ప్రత్యేక సందర్భాల్లో విరాళాలు అందజేసి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు ని అన్నారు. విరాళాల ఆధారంగా కిలోమీటర్ల ప్రతిపాదికన దాతలు కోరిన ప్రదేశానికి మీద తెలియ జే సిని విద్యార్థులు/ అనాధ లు/ వృద్ధులు ను దాతలు పేరు మీద ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఏర్పాటు చేసి డిపో నుంచి పంపి స్తామనిఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలనుకునే వారు కనీసం ఒక వారం ముందుగానే బస్సులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని పరిగి డిపో మేనేజర్ సుఖేం దర్ రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్లు: 75690 65644/ 94902 15648 సంప్రదించాలని సూచించారు.